ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం 12 డిసెంబర్ 2025





## పోలింగ్‌ను బహిష్కరించిన గ్రామస్తులు

**కామారెడ్డి, డిసెంబర్11(ప్రజాజ్యోతి):** తెలంగాణలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కొనసాగింది ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలవగా.. మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగింది ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించున్నారు. అయితే పోలింగ్ నేపథ్యంలో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొనగా కామారెడ్డిలోని ఓ గ్రామంలో మాత్రం ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. దీంతో ఆ గ్రామంలో సర్పంచ్ ఎన్నికకు బ్రేక్ పడినట్లైంది. జిల్లాలోని రామారెడ్డి మండలం చిన్న గోకుల్ తండా వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు సమాచారం ఇవ్వకుండా పెద్ద గోకుల్ తండా వాసులు సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసుకున్నారని గ్రామస్తులు నిరసనకు దిగారు. పెద్ద గోకుల్ తండా వాసిని వేలం పాట ద్వారా ఏకగ్రీవం చేసుకున్నారని చిన్న గోకుల్ తండా వాసులు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిరసనగా చిన్న గోకుల్ తండా వాసులు ఓట్లు వేయకుండా తండాల్లోనే ఉండి పోయారు. తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరి చిన్న గోకుల్ తండా వాసుల డిమాండ్ పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## పోలింగ్ సరళిని బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన
# పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 11 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లాలోని మొదటి విడత ఎన్నికలలో భాగంగా రెంజల్ మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ బూత్ లను గురువారం సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆయా పోలింగ్ బూత్ ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతోమాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, సిబ్బంది అధికారులు అప్రాతంగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రజలు శాంతి యూత వాతావరణం లో తమ ఓటు హక్కు ను సధ్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ ఏ.సి.పి పి శ్రీనివాస్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్ , సంబంధిత అధికారులు గలరు.



## జాతీయరహదారిపై బోల్తా పడ్డ వాహనం

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్11(ప్రజాజ్యోతి)** ఖాళీ గాజు సీసాలతో లోడుతో వెళ్తున్న వాహనం మండలంలోని జాతీయ రహదారిపై బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఎల్లారెడ్డి నుంచి ఖాళీ గాజు సీసాలతో సిద్దిపేట్ వెళు తున్న వాహనం నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా తండా శివారులో జాతీయ రహదారిపై వాహనం టైరు పేలి బోల్తా పడిందని అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయని ఎలాంటి అపాయం జరగలేదని తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా వాహనంను రోడ్డుపై నుంచి తొలిగించారు.



# ఇస్రోజీవాడి గ్రామంలో చరిత్రాత్మక విజయం

## 152 ఓట్ల అప్రతిహత మెజార్టీతో చిందం మల్లేష్ మల్లేష్ గెలుపు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

గ్రామం అభివృద్ధికి నూతన దిశ %-% ఉప సర్పంచ్‌గా సిద్ధం స్వామి ఎన్నిక గ్రామవ్యాప్తంగా సంబరాలు%ౌ% మద్దతుదారుల హర్షాతిరేకంకామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉప్పొంగింది. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో చిందం మల్లేష్ 152 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు.కౌంటింగ్ ప్రారంభం నుంచే దూకుడుగా ముందంజలో నిలిచిన ఆయన, చివరి రౌండ్ వరకు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ వెళ్లి ఘన విజయం సాధించారు.ఎన్నికల ఫలితాలు వెలువడగానే గ్రామంలో విజయోత్సవాలు అలుముకున్నాయి. డప్పుల వాయిద్యాలు, పూల హారాలు, పటాకుల శబ్ధంతో ఇస్రోజీవాడి గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది.చిన్నా పెద్దా అందరూ ఒకే తాటిపై నిలిచి మల్లేష్‌ను అభినందించారు."గ్రామ అభివృద్ధే మా లక్ష్యం" ‌ సర్పంచ్ చిందం మల్లేష్విజయానంతరం మల్లేష్ మాట్లాడుతూ:గ్రామంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం,ప్రతి వీధికి శుభ్రత, రహదారి మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు,పెద్దలు, మహిళలకు అవసరమైన సౌకర్యాల కల్పనవంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు.ఉప సర్పంచ్‌గా సిద్ధం స్వామి విజయం

ఉప సర్పంచ్ ఎన్నికలో సిద్ధం స్వామి విజయం సాధించడం గ్రామానికి మరింత బలం చేకూర్చిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.



సర్పంచ్ %-% ఉప సర్పంచ్‌లు కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ప్రజలు నమ్ముతున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

గ్రామంలో ఎన్నికల ప్ర???య ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు.ప్రజలు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు.గ్రామం మొత్తం ఆనందంలో మునిగితేలిందిపైలులో దీపాలు వెలిగించడం, పూల మాలలతో అలంకరించడం, మల్లేష్ ఇంటి వద్ద భారీ రద్దీ వంటి దృశ్యాలు కనిపించాయి. విజయోత్సవాల్లో మహిళలు, యువతీ%-%యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్ ఘన విజయం



## రాజంపేటలో పండుగ వాతావరణం

**రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**

రాజంపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దుబ్బనీ శ్రీకాంత్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. గత సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన శ్రీకాంత్, ఈసారి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని 11 మంది అభ్యర్థుల పోటీలో స్పష్టమైన ఆధిక్యంతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. శ్రీకాంత్ గత పదేళ్లుగా గ్రామ ప్రజలతో మమేకమై, కష్టసుఖాల్లో ప్రజలకు అండగా నిలుస్తూ వస్తుండటంతో ఈసారి గ్రామ యువత, మహిళలు, వృద్ధులు ఏకతాటిపై నిలిచి ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి, ఆయన చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మద్దతును కూడగట్టారు. గతంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో శ్రీకాంత్ తల్లి దుబ్బని సావిత్రి విజయం



సాధించి, బీఆర్ఎస్ పాలనలో వైస్ ఎంపీపీగా పనిచేస్తూ మండలంలో, గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ అభివృద్ధి పనిచేసిన తల్లి%-%కొడుకు జంటపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి సర్పంచ్ పదవిని శ్రీకాంత్‌కు అప్పగించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాజంపేట మండల కేంద్రంలో సంబరాలు మొదలయ్యాయి. బీఆర్ఎస్ నాయకులు, యువత కలసి బాణసంచాలు పేల్చి, డప్పులు కొడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దుబ్బని శ్రీకాంత్ అన్న నిజమైన యువ నాయకుడు%ౌ% యువతతో సాధ్యం%ౌ% అభివృద్ధి అంటే ఇదే చూపిస్తాం" అంటూ యువత కేరింతలు కొట్టారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విజయంపై స్పందించిన శ్రీకాంత్, రాజంపేట గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, "గ్రామ అభివృద్ధే లక్ష్యం. మీ విశ్వాసానికి తగ్గట్టు సేవలు అందిస్తాను" అని అన్నారు.

## ఆశీర్వదించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా - సర్పంచ్ అభ్యర్థి శోభ పండరి

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి డిసెంబర్ 11**

నేను మీ సేవ చేయడానికి, మన గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నర్సింగ్ రావుపల్లి సర్పంచ్ అభ్యర్థి గోగుల శోభ పండరి అన్నారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతితో గురువారం మాట్లాడుతూ... గతంలో ఎంపిటిసిగా నన్ను ఆశీర్వదించారు.. మండల వైస్ ఎంపీపీగా ఎన్నికై గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశాను. నాపై నమ్మకంతో నన్ను గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదించి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు.






## ఈసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య

**రామారెడ్డి డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లి గ్రామ సర్పంచ్ గా దోకి లచ్చయ్య విజయంగెలుపొందారు.గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో విజయం సాధించారు.సర్పంచ్ గా ఇస్సన్నపల్లి ఓటర్లు మొగ్గు చూపారు.తన ప్రత్యర్థుల కంటే అత్యధిక ఓట్లు పొందడంతో, అతను ఇస్సన్నపల్లి సర్పంచ్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## గజ్య నాయక్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రావుల వినోద గెలుపు



**మాచరెడ్డి డిసెంబర్ 11.( ప్రజా జ్యోతి)**

గజ్య నాయక్ తాండ సర్పంచ్ గా రావుల వినోద గెలుపొందారు. గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో విజయం సాధించారు.సర్పంచ్ గా గజ్య నాయక్ తాండ ఓటర్లు మొగ్గు చూపారు.తన ప్రత్యర్థి అభ్యర్థి కంటే 22 ఓట్ల మెజార్టీ తో పొందడంతో, సర్పంచ్ స్థానాన్ని దక్కించుకున్నారు.. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్11(ప్రజా జ్యోతి)**




రెండోవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఇతర మండలాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ను గురువారం ఉద్యోగులు ఓటు వేశారు . ఈ సందర్భ ంగా ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని 12వ తేదివరకు మిగిలిన సర్వీసు ఉద్యోగులందరూ ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని విధులకు వెళ్లాలని సూచించారు.

## శివాయిపల్లి సర్పంచ్‌గా భక్కి సంధ్య ఘన విజయం



**రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు గురువారం తెరపడింది. గ్రామ ప్రజలు బీజేపీ బలపరిచిన అభ్యర్థి భక్కి సంధ్యకు ఏకగ్రీవ మద్దతు పలుకుతూ అత్యధిక ఓట్ల తేడాతో సర్పంచ్ పీఠాన్ని అందించారు. గత ఎన్నికల్లో ఉపసర్పంచ్‌గా పనిచేసిన భక్కి సంధ్య గ్రామ అభివృద్ధి కోసం అనేక సేవలు అందించారు. ప్రజల సమస్యలను విన్నవిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసిన ఆమెను గ్రామస్తులు గుర్తించి ఈసారి సర్పంచ్‌గా ఎదగడానికి గొప్ప అవకాశాన్ని కల్పించారు.
గ్రామంలో రహదారుల మరమ్మతులు, ప్రజావసరాలపై దృష్టి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వంటి సేవలు ఆమెకు ప్రజల మన్ననలు తెచ్చాయి. ఫలితాలు వెలువడగానే శివాయిపల్లి గ్రామంలో సంబరాలు ప్రారంభమయ్యాయి. గ్రామ యువత, మహిళలు, బీజేపీ నాయకులు సంధ్య విజయం సందర్భంగా బాణసంచాలు పేల్చి ఆనందం పంచుకున్నారు. విజయంపై స్పందించిన భక్కి సంధ్య, “ఈ విజయం నా వ్యక్తిగతది కాదు. ఇది మా గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీక. శివాయిపల్లిని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు సంపూర్ణ కృషి చేస్తాను” అని తెలిపారు.

## ఆరేపల్లి సర్పంచిగా రోజా ఘన విజయం



**రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం ఆరేపల్లిలో సర్పంచ్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన రోజా ఘన విజయం సాధించారు. గ్రామస్థుల విశ్వాసం, మద్దతు తనను సర్పంచి పీఠంపై కూర్చోబెట్టిందని రోజా పేర్కొన్నారు. తమపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, త్వరలోనే గ్రామాభివృద్ధి పథకాలను అమలు చేసి ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## పొందుర్తి సర్పంచ్‌గా గరుగుల బాబు విజయం



**రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం పొందుర్తి గ్రామ సర్పంచ్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఉత్కంఠకు గురువారం తెరపడింది. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గరుగుల బాబు వైపు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారీ మెజార్టీతో ఓట్లు పోలవడంతో గరుగుల బాబు సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై తాను కృషి చేస్తానని గరుగుల బాబు తెలిపినట్లు సమాచారం. ఆయన విజయం నేపథ్యంలో గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది.

## అంచనూర్ గ్రామ సర్పంచ్ గా జనగామ నరేష్



**దోమకొండ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి)**
దోమకొండ మండల పరిధిలోని అంచనూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జనగామ నరేశ్ 352 ఓట్ల మెజారీతో విజయం సాధించారు. తనపైన నమ్మకంతో గెలిపించిన ప్రజలకు సేవ చేస్తానని గెలిపించిన ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు

# గ్రామసేవే నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థిని విష్ణువర్ధని శంకర్ గౌడ్

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి డిసెంబర్ 11
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో
బడా భీంగల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను ౹ సర్పంచ్ అభ్యర్థి పిలుపు బడా భీంగల్, గ్రామ అభివృద్ధి కోసం సుదీర్ఘకాలంగా ప్రజలతో కలిసి పనిచేస్తూ వచ్చిన స్థానిక నాయకుడు సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలకు హృదయపూర్వక పిలుపునిచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.గ్రామంలో విద్య, ఆరోగ్యం, రోడ్లు, శుద్ధి నీటి సరఫరా, కాలువలు, స్ట్రీట్‌లైట్లు, అంగన్వాడీలు, పించన్లు %–% ఏ రంగం లోనూ వెనుకబడకుండా బడా భీంగల్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. గ్రామానికి నా సొంత ఖర్చుతో అంబులెన్స్ ను యూత్ యువతకు జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది గ్రామాన్ని ఒక మోడల్ గ్రామంగా మార్చడానికి, పారదర్శక పాలనతో ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్‌గా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను. గ్రామ సమస్యలకు శాశ్వత పరిపరిష్కారం తీసుకురావడానికి మీ మద్దతు అవసరం” అని ఆయన అన్నారు.ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రతి ఇంటి సమస్యను అర్థం చేసుకుని అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.గ్రామ యువత, మహిళా సంఘాలు,



పెద్దలు పలువురు ఆయన అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ ఆశాభావం వ్యక్తం చేశారు.“గ్రామానికి సేవ చేసే అవకాశం మీరందిస్తే, అభివృద్ధి అనేది మాటలు కాదుచర్యల్లో చూపిస్తాను” అని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పథకాలను చూసి ప్రజలు ఆదరణ

### అర్గొండ సర్పంచిగా ఎర్ర విక్రాంత్ రెడ్డి ఘనవిజయం

రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండల పరిధిలోని అర్గొండ గ్రామ సర్పంచ్ పదవిని కాంగ్రెస్ అభ్యర్థి ఎర్ర విక్రాంత్ రెడ్డి భారీ మెజార్టీతో కైవసం చేసుకున్నారు. మొత్తం 808 ఓట్లు పోలవగా, 598 ఓట్ల అపార మెజార్టీతో విజయం సాధించి సర్పంచ్ పీఠాన్ని అధిరోహించారు. గత రెండున్నర ఏళ్లుగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చేపట్టిన అభివృద్ధి పనులు, గ్రామానికి అందించిన పథకాలు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చూపిన చొరవ%ౌ% ఇవన్నీ కాంగ్రెస్ పై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాయి. ఈ విశ్వాసమే విక్రాంత్ రెడ్డికి అర్గొండ గ్రామంలో ఘనవిజయాన్ని అందించింది. విజయం అనంతరం ఎర్ర విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ
“ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, చేస్తున్న అభివృద్ధి నాకు నచ్చి, ఆ ఆలోచనతోనే నేను సర్పంచ్ బరిలోకి దిగాను. నా విజయానికి మా అన్న ఎర్ర ప్రణీత్ రెడ్డి గారి కృషి ఎంతో ఉంది. మా గ్రామ ప్రజలను ఎప్పటికీ మర్చిపోను. అర్గొండ అభివృద్ధి కోసం నిత్యం సైనికుడిలా కృషి చేస్తాను” అని పేర్కొన్నారు. ఈ విజయం గ్రామంలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.




## బసవన్నపల్లి సర్పంచ్‌గా అల్లకొండ సంతోష్ రెడ్డి ఘనవిజయం



**రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అల్లకొండ సంతోష్ రెడ్డి ఘనవిజయం సాధించారు. మొత్తం పోలైన 692 ఓట్లలో 132 ఓట్ల భారీ మెజార్టీతో ప్రత్యర్థులను వెనక్కు నెట్టి సర్పంచ్ పీఠాన్ని అదిరోహించారు.గ్రామ ప్రజలు తమ అభ్యున్నతికి కృషి చేస్తారన్న నమ్మకంతో సంతోష్ రెడ్డిని విశ్వసించి గెలిపించారు. విజయం అనంతరం సంతోష్ రెడ్డి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ అభివృద్ధి పనులు ప్రాధాన్యంగా చేపట్టనున్నట్లు తెలిపారు.

## యువత తొలి ఓటుతో ప్రజాస్వామ్యానికి శుభారంభం



**రాజంపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుగుతున్నాయి. మండలంలోని పలువురు యువకులు, యువతులు తమ జీవితంలో మొదటిసారి ఓటు హక్కును వినియోగిస్తూ ప్రజాస్వామ్య పండుగలో భాగమయ్యారు. గుంటుక్ కౌశల్, మొదటిసారి ఓటు వేసిన తర్వాత మాట్లాడుతూ, “తొలి ఓటు వేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ప్రతి పౌరుడి హక్కు కాదు, బాధ్యత కూడా. ఎవరు గెలిచినా రాజంపేట మండల అభివృద్ధికి కృషి చేయాలి” అని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఓటుతో మంచి నాయకత్వం వెలుగులోకి రావాలని యువత ఆకాంక్షిస్తున్నట్లు గ్రామాల్లో కనిపించిన సందడి వెల్లడించింది.

## ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేస్తున్న అధికారులు



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్11(ప్రజాజ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధం చేస్తున్న సామాగ్రిని మండల పరిషత్ కార్యాలయంలో డిఎల్పివో సురేందర్ గురువారం పరిశీలించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పరిశీలించి ప్రతి ఉద్యోగి నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల్లో ఎక్కడ అలసత్వం,అయోమయం తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఎన్నికల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
.

## రామారెడ్డి సర్పంచిగా బండి ప్రవీణ్



**రామారెడ్డి డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి గ్రామ సర్పంచ్ గా బండి ప్రవీణ్ కుమార్ భారీ విజయం గెలుపొందారు.గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో విజయం సాధించారు.సర్పంచ్ గా రామారెడ్డి యువత మహిళలు గ్రామస్తులు అన్ని వర్గాల వారు మొగ్గు చూపారు.తన ప్రత్యర్థుల కంటే అత్యధిక ఓట్లు పొందడంతో, అతను రామారెడ్డి సర్పంచ్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.